
పన్నీటి స్నానం చేసి పచ్చదనాల పట్టుపావడా కట్టి
మేఘాల మెరుపుల్ని పై ఎదగా చుట్టి
నా మనసునంతటినీ దోసిట పట్టి
నీలో గడిపే ఆనందాల అనుభవాన్ని నా ఎదపై సంతకంగా
పదిలంగా నిలిపివేయాలనే కోరికతో నేనుంటే...
నువ్వేమో
ఓ వెటకారపు నవ్వు నవ్వి
ఐదు నిముషాల సుఖం కోసం ఎందుకలా పడిగాపులు కాస్తావ్? అని నా
హృదయాన్ని ఛిద్రం చేసి...

**ఆ అసంపూర్ణ కవితను** అప్పటికి ఎన్నిసార్లు చదువుకొన్నానో!
**ఆ కవితను ముగించటం** నా వల్ల కావటం లేదు.

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

# ఎదపై సంతకం



నందచైతన్య

★ ★ ★

దారికిరుప్రక్కలా పొడవైన చెట్లు.. ఉదయారుణ కిరణాల తాకిడికి మేలుకొంటోన్న పక్షుల కిలకిలారావాలు. దూరంగా విన్పిస్తోన్న సెలయేటి ధ్వని ఆ అందమైన ప్రకృతి చిత్రానికి బ్యాక్‌గ్రవుండ్ మ్యూజిక్‌లా వుంది.

చేతిలో చేయి వేసి నడుస్తున్నాం నేనూ, శ్రీనివాస్.

అతనితో ఆ దగ్గరితనం అదో రకమైన హాయినిస్తోంది.

అతని స్వెట్టర్ లోపల్నుంచి నా చేతిని దూర్చి అతనికి మరింత దగ్గరగా జరిగాను. నా ఆర్తిని గుర్తించాడో, నా స్పర్శలోని వేడిని మరింతగా అనుభవించాలనుకొన్నాడో శ్రీనివాస్ నా వైపు ఒదిగాడు.

''అటుచూడు'' అన్నాడు ఓ వైపుగా వేలు చూపిస్తూ.

పావురాల జంట... కువకువలాడుతూ ఒకదాని ముక్కును మరోటి రాపాడిస్తూ ముద్దాడేసుకొంటున్నాయి.

నా చెంపల్లో కెంపులు పూసాయి.

శ్రీనివాస్ తన రెండు చేతుల మధ్య నా తలను ఉంచి 'ఐలవ్ యూ' అంటూ దగ్గరకు చేరుతున్నాడు.

అతని కళ్ళల్లో సన్నని గులాబీ రంగు జీర. భావోద్వేగాన్ని అణుచుకొంటూ అతని గొంతు మరోసారి 'ఐ లవ్ యూ' అంది.

అతని పెదాలు నా పెదాలవైపు కదుల్తున్నాయి. నా కళ్ళు సిగ్గులబరువుతో రెప్పల్ని కప్పేసుకొన్నాయి.

జరగబోయే దృశ్యం కంటి తెరమీద కదుల్తూ వుంటే ఒళ్ళంతా పులకరింతల జల్లు. చల్లగా గాలి వీస్తున్నా శరీరం ఉష్ణరక్త కాసారంలా వుంది.

ఉన్మత్తానంద తన్మ

యావస్థ... అతనింకా దరి చేరడేం?.. ఏదో తెలీని ఆత్రుత నాలో.

'ఏమయిందీ శ్రీనూకి' అనుకొంటూ కళ్ళు తెరిచాను.

కాంక్షాజ్వాలతో బుసబుసా పొంగిన రక్తం కంటిని కప్పేసిందేమో కంటిముందు అంతా ఎర్రగా కన్పించింది.

శ్రీను పెదాలు అపుడు విడివడ్డాయి.

''పొండి బాబూ అని దూరంగా నెట్టేస్తావు గానీ... ఆత్రుత నీలోనూ వుంది'' కొంటెగా నవ్వుతూ అన్నాడతను.

నాలోని భావాలను అతను చదివేసాడనే ఉక్రోషమో, సిగ్గో, అభిమానమో నేనిక ఊరుకోలేకపోయాను.

అతని తలను బలంగా నావైపు లాక్కుని-ఆ పచ్చటి ప్రకృతిసాక్షిగా-ఆ ఎర్రటి మట్టిరోడ్డుసాక్షిగా-శ్రీనూ ఎర్రటి పెదాల్ని నా మునిపంటి చిగుళ్ళతో బిగించి.. బిగించి.. ఓ నిముషంపాటు కసిగా అలానే వుండిపోయాను.

'అహ్..హ్..మ్మ్మ్మా' అంటూ ఉక్కిరిబిక్కిరైపోయాడు శ్రీనివాస్.

నా నోటికి ఉప్పగా తగిలింది.

అతని క్రింద పెదవి నా కాటుకు చిట్లింది.

నా ఉద్వేగోన్మత్త విజృంభణాఝురి నుండి ఓ నిముషానికి తేరుకొని, మరుక్షణాన ''రాక్షసీ'' అని ముసిముసిగా నవ్వుతున్న నా వైపు కదిలాడు శ్రీనివాస్.

అతని చేతికి అందకుండా తప్పించుకొని ముందుకు పరుగెత్తాను. ''ఆగు'' అంటూ వెంట పడ్డాడతను.

చెట్ల చేమల మీంచి-చెంగున గెంతుతూ-ఆగి వెనక్కు చూస్తూ అతను చాపిన చేతికి అందకుండా తప్పించుకొంటూ, బాల్యంలోని హుషారును గుర్తుతెచ్చేసుకుని పరుగుపెడుతూ వుంటే శ్రీను వెనుకనుండి అరుస్తూనే వున్నాడు.

'వద్దు, వద్దం'టూ ముందున్న సెలయేటిని చూసుకోలేకపోయాను.

కాలుజారి ఒడ్డు విరిగి ప్రవాహంలో పడ్డాను. నా వెనుకే నను రక్షించాలనే ఆత్రుతతో శ్రీనివాస్.

ఇద్దరం ఒకర్ని ఒకరం గట్టిగా వాటేసుకొన్నాం.

నీటి ప్రవాహం వేగంగా వుంది. ముందుకు నెట్టేస్తోంది. కాళ్ళు భూమికి తగలటం లేదు. అతన్ని భయంగా చుట్టేసుకొన్నాను.

నీకేం భయం లేదని నన్ను ఓ చేత్తో పట్టుకొని మరో చేత్తో ఒడ్డువైపు ఈదే ప్రయత్నం చేస్తున్నాడు శ్రీనివాస్.

భయం నుండి కాస్త తేరుకొని కళ్ళు తెరిచి చూసేసరికి అతని భుజం పైన ఏదో కదుల్తున్నట్టు..పాము..కెవ్న కేక పెట్టాను.

అది పాముపిల్ల..రకరకాల రూపాయి నోట్లతో చేసిన పాము పిల్ల. శ్రీనివాస్‌ని మింగాలని ప్రయత్నిస్తోంది.

'కెవ్'మని మళ్ళీ అరిచాను.

★ ★ ★

''ఏమిటే అలా అరుస్తున్నావ్?'' అంటూ విన్పించింది అమ్మగొంతు.

కళ్ళు తెరిచి చూసాను. అమ్మ. అమ్మ వెనకాలే నీలి.

'ఇదంతా కలా?' అనుకొన్నాను మనసులో.

''ఎవులూ పక్కన లేకుండా ఒంటరిగా పడుకొన్నారు గదమ్మా, ఏదో పాడుకలొచ్చి వుంటాది. అందుకే అలా కేకలెట్టేసినారు'' అంటోంది నీలి.

కలంతా కళ్ళముందు మెదిలింది. అతనితో అలా ఒంటరిగా గడపాలనీ, గంతులేయాలనీ, ఆడి అలసిపోవాలనీ, అలసి సేదతీరాలనీ..కానీ ఆయనే

''డబ్బు..మార్కెటింగ్..పోటీ'' అంటాడు.

ఇంట్లో ఒంటరితనానికి కాలక్షేపాలు ఎక్కువగానే వున్నాయి. అతనే వుండడాయె! అర్థరాత్రి ఏ ఒంటిగంటకో ఇంటికొచ్చి శరీరపు ఆవేశాన్ని, నరాల ఉద్రేకాన్ని ఓ మూణ్ణిముషాల ఉత్పాతంతో చల్లార్చేసి- తన మూడ్‌తో సంబంధం లేదు. తన ఆవేశానికి విలువ లేదు.

పెళ్ళైన ఆర్నెల్లకే చల్లారిపోయిన హుషారు తనలో..

తన పుట్టినరోజునాడు ఏమయింది. తప్పనిసరిగా సిన్మాకెళ్దామని, బీచ్, పార్క్..తాజ్ హోటల్ డిన్నర్ మొదలైన కథల్ని చెప్పేసి సాయంత్రం రాకుండా యథావిధి అర్థరాత్రికి వచ్చి 'అర్థం చేసుకో?'మని అల్లుకుపోలేదూ.

''బెంగుళూరు కాంపునుంచి అల్లుడుగారు ఎపుడొస్తారే'' అంటోంది అమ్మ మంచినీళ్ళ గ్లాసం దిస్తూ.

''ఇంకో మూడు నాలుగు రోజులు పడుతుంది'' చెప్పాను.

గోడ గడియారం ఐదు కొట్టింది. వేణుగోపాలస్వామి గుడిలోంచి సుప్రభాతం విన్పిస్తోంది. నా గది కిటికీలోంచి బయటకు చూసాను. తెల్లబడుతోన్న చీకటి. తెల్లార్తోంది. మేడ కింద నుండి ఎడ్లబండి చప్పుడు వినిపించింది.

''ధాన్నెం బస్తాలు వచ్చేసినట్టున్నాయండే'' అంటూ గబగబా క్రిందకు పరుగెత్తింది నీలి.

''అంతగా పరుగులెత్తకే, జాగ్రత్త, పడగలవ్'' అమ్మ నీలినుద్దేశించి గట్టిగా అన్నది.

అప్పటికే నీలి గుమ్మందాటి మెట్లు దిగిపోయింది.

''దాని సంబరం అంతా ధాన్యం బస్తాలు కల్లం

## బెస్ట్‌ఫ్రెండ్

**గోల్డీ బెహల్‌తో పెళ్లయ్యాక మీరెలా ఉన్నారని సోనాలీని అడిగితే ఎంతో ఆనందంతో బదులిస్తోంది. 'గోల్డీ నాకు మంచి ఫ్రెండ్. నా కోరికల్ని గమనిస్తూ వివిధ విషయాల్లో నాకు స్వేచ్ఛనిస్తున్నారు. మరాఠీలో అమోల్ పాలేకర్ నిర్మిస్తున్న కొత్తచిత్రంలో నటిస్తున్న సోనాలీ కి ఆ చిత్ర కథ బాగా నచ్చిందిట.'ఈ సినిమా గురించి పాలేకర్ నాకు ఏడాదిన్నర నుంచీ చెబుతున్నారు. అయితే నేను బిజీగా ఉండడంతో డేట్స్ ఇవ్వలేకపోయాను. ఈ ఏడాది ఈ చిత్రాన్ని పూర్తి చేస్తాను' అంటోంది సోనాలీ. బాలీవుడ్‌కి టాటా చెప్పినట్టేనా అని అడిగితే అలాంటిదేం లేదంటోంది. త్వరలో ఓ తెలుగు సినిమాలో నటిస్తున్నానని చెబుతున్న సోనాలీ గ్లామర్ పెళ్లయ్యాక బాగా పెరిగింది.**



నుండి వచ్చేసినందుకే కాదు. రాత్రంతా అక్కడ జాగారం వుండి బస్తాలను బండికెత్తించి తెచ్చిన రాంబాబు కోసం ఆ పరుగు'' అంటోంది అమ్మ.

''దానికి పెళ్ళైపోయి రెండు సంవత్సరాలైపోయింది కదా'' అన్నాను నేను ఆశ్చర్యంగా.

''రెండు సంవత్సరాలైపోతే మొగుడిమీద ధ్యాస వుండదనా నీ వుద్దేశ్యం... నీతో కబుర్లాడుతూ కూర్చుంటే అవతల పనులు ఆగిపోతాయి'' అంటూ బయటకు వెళ్ళి పోయింది అమ్మ.

'మొగుడి మీద ధ్యాస ఆర్నెల్లకే పోలేదూ నాలో..మరి నీలి!?' మంచం మీద దొర్లుతున్నాను గానీ ఆ ప్రశ్న నన్ను వదల్లేదు. ఇక నిద్ర కూడా రాలేదు.

★ ★ ★

అయినింటి బిడ్డగా పెరగటం వల్లనో, అల్లారు ముద్దుగా పెరగటం వల్లనో, పుస్తకాలూ- ప్రకృతీ- అమ్మలాలిత్యం- నాన్న మంచితనం, చుట్టూ వున్న మనుషులు చూపించే వినయం... ఇవన్నీ నాలో సున్నితత్వాన్ని బాగా పెంచేశాయి. సూర్యకిరణాల తాకిడికి విప్పారే తామర మొగ్గల్ని చూడటం, వెన్నెలలో కొబ్బరాకు చాటు నుండి దోబూచులాడే చంద్రుడితో కబుర్లాడటం..ఇదే నాకు బాగా తెలిసిన, నచ్చిన ప్రపంచం.

పెళ్ళైన తర్వాత, శ్రీనివాస్ ఈ ప్రపంచంలో పరుగులు పెట్టక తప్పదని హడావుడి పడుతూ వుంటే..నా ఊహలు ఆలోచనలు ఎక్కడో కూరుకుపోయినట్టయ్యాయి.

'హు' స్సురని నిట్టూర్చి మంచం మీద నుండి లేచి కిటికీ వైపు వచ్చాను. కిటికీ తలుపులు తెరుస్తూవుంటే మేడ క్రిందుగా..గోడౌను వైపునుండి కిలకిల ధ్వనులు విన్పించాయి. ఏమిటా అని చూస్తే రాంబాబు, నీలీ. నీలి చేతిలో నీళ్ళ బిందె పట్టుకొని వుంది. ఆమెను వెళ్ళనీకుండా అడ్డేస్తూ రాంబాబు నీలిని ఏదో బతిమాలుతున్నాడు. నీలి ఏదో చెప్తూ అతన్ని తప్పించుకు వెళ్ళాలని చూస్తోంది. రాంబాబు అడ్డేస్తున్నాడు.

నీలి ఒక్కసారిగా చేతిలోని నీళ్ళ బిందెను రాంబాబు పైన వంపేసింది.

రాంబాబు వళ్ళంతా తడిసిపోయింది.

ఖాళీ బిందెతో రాంబాబును మొట్టటానికి చెయ్యెత్తింది నీలి. ఆ ఎత్తిన చేతిని అలానే వడిసి పట్టుకొని నీలిని దగ్గరకు లాక్కుంటూ..రాంబాబు.

అంతకుమించి చూడటం సభ్యత కాదన్పించి వెనక్కి వచ్చేసాను.నా కలలోని దృశ్యం కళ్ళ ముందు ప్రత్యక్షమై భార్యాభర్తలు అలా ఒకరికొకరు చిరుఘర్షణ పడి..దగ్గరై, తలారా స్నానం చేసే వరకూ నా మనసులోంచి రాంబాబు, నీలి దృశ్యాన్ని చెరిపివేయలేకపోయాను.

★ ★ ★

నేవచ్చానని తెల్సి నన్ను చూడటానికి వచ్చింది సుమలత. ఇద్దరం నా గదిలో కూర్చున్నాం.

పెళ్ళయ్యాక కాస్త లావుగా తయారైనా, మొగుణ్ణి వదిలేసి పుట్టింటికి వచ్చేసిం తర్వాత మళ్ళీ నాజూగ్గా తయారయ్యింది.

''ఏమిటే ఎలా వున్నావ్?'' అంటూ మొదలుపెట్టింది. నా సమాధానంతో పనిలేనట్టుగా తిరిగి సుమలతే అంది ''ఆ, ఎలా వుండటమేమిటే నా మొహం. పెళ్ళితో సుఖం అనేది ఆడదాని జీవితంలోంచి ఎగిరిపోయినట్టే'' అని నా కళ్ళల్లోకి చూసి నేనేం మాట్లాడకపోవటం చూసి ''అసలు మొగుడనేవాడు లేకపోతేనేనే ఆనందం అంటే'' అంటూ తన వాగుడు మొదలుపెట్టింది.

రకరకాల మాటలు. దాని మాటల్లో వీలైనన్ని ద్వంద్వార్థాలు. ఊళ్ళో జరుగుతున్న అక్రమ సంబంధాల నుండి సినీతారల మధ్య రగిలే రహస్య జీవిత 'కు'బంధాల వరకూ- విన్నవంటూ- చూసినవంటూ, చదివినవంటూ ఏవో చెప్పేస్తోంది. నేను మధ్యలో ఆమెను ఆపలేని నిస్సహాయతతో-

''సినిమాలూ పుస్తకాలూ తెగ చదువుతున్నట్టున్నావ్?'' అన్నాను. కానీ దాని ధోరణి దానిదే


# కేశవర్ధిని...

## పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం



పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనె
అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన
శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.
కొద్ది చుక్కల కేశవర్ధిని ఒక చెంచాడు కొబ్బరినూనెలో
కలిపి శిరోజాలకి రోజూ రెండు సార్లు బాగా రాస్తే అవి
ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా నిగనిగ
లాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.
ఈ రోజే కేశవర్ధిని కొనండి.
ఆరు నెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.




**కేశవర్ధిని**

తలనూనె

కేశవర్ధిని ప్రోడక్ట్స్, చెన్నై-600 087

S K ADS - 0866-579097

తన జీవితంలోకి ఆమె అభిభాషణ సాగింది.

ఇంకేం చెప్పేదోగానీ, నన్ను రక్షించటానికా అన్నట్టు వచ్చింది నీలి.

''అమ్మగారు మిమ్మల్ని ఎక్కడికో వెళ్ళటానికి బయలుదేరమని చెప్పారటకదమ్మా'' అంది.

అమ్మ నాతో ఏవీ చెప్పిందన్న గుర్తులేదు. అయోమయంగానే అయినా ''ఆ, ఆ'' అన్నాను.

''రేపు కలుస్తాన్లేవే'' అంటూ లేచింది సుమలత. ''రేపు అల్లుడుగోరు వచ్చేస్తారట'' అంది నీలి. దాని మాటల్లో సుమలత పట్ల అయిష్టత కన్పిస్తోంది పూర్తిగా.

సుమలత వెళ్ళిపోయింది.

నీలి సుమలత వెళ్ళిపోయాక చెప్పింది ''అమ్మగోరు మిమ్మల్నెక్కడికీ బయలెల్లమన్లేదమ్మాయిగోరూ, నానే ఆ నంగనాచితోటి మీరుండటం ఇష్టపడక అలాగనీసినాను'' అంది నెమ్మదిగా.

''నాకర్థమైందిలే'' అన్నాను. అసలే పెద్దవైన నీలికళ్ళు ఆశ్చర్యంతో మరింత పెద్దవయ్యాయి. చివరకు అది నోరు విప్పింది ''ఇట్లాంటోళ్ళ మాటలింటే కాపురాలు కూలిపోతాయమ్మా. అది బరితెగించి తిరుగుతూ అలా తిరగటం తప్పుకాదని సెపుతుంది నంగనాచి'' అంటూ మెటికలు విరిచింది.

''అలా ఎందుకంటావే, పాపం ఆ మొగుడు వల్ల ఎన్ని బాధలు పడిందో'' అన్నాన్నేను.

''మొగుడు బాధలు పెడితే వదిలేసి వుండటం తప్పుకాదమ్మాయిగోరూ. వదిలేసిం తర్వాత తప్పులు చెయ్యటమే తప్పు. ఆ మొగుడు మంచోడేనటమ్మాయిగోరూ, ఈవిడే ఆయనగారు డూటీకెళ్ళిం తర్వాత ఎవురో కుర్రోడితో షికార్లు పోయేదట. ఓరోజు ఇంట్లోనే పడగ్గదిలోనే మొగుడికి దొరికిపోనాదట. కిక్కురుమని మాట్లాడకుండా తీసుకొచ్చి పుట్టింట్లో ఒగ్గేసి పోనాడట'' ఆయాసం వచ్చి ఆగి మళ్ళీ అంది నీలి ''అసలీ సుమలతగోరికి తప్పనే మాటకీ అరదం తెలీదేమోనమ్మా'' ఇంతలో మా అమ్మ నా గదిలోకి రావటంతో ఆ టాపిక్ అక్కడితో ఆగిపోయింది.

''నీలీ, ఇవాళ మీ పెళ్ళిరోజు కదా, మీ ఆయన్ని తీసుకుని పట్నం వెళ్ళి సరదాగా తిరిగి రండి'' అంది అమ్మ.

''పెళ్ళిరోజా?'' అన్నాను ఆశ్చర్యంగా.

నీలి కళ్ళల్లోకి సిగ్గుల దొంతరలు కమ్ముకొచ్చేసాయి.

''మావకి సేలో పనింకా తేలనేదటమ్మా, పనయ్యాక బయలెల్తాంలెండి. అయినా పెళ్ళిరోజున అలాగిలాగ తిరగెయ్యాలేటమ్మా'' అంటోంది నీలి. అమ్మ వెళ్ళిపోయింది.

''నాను సేలోకి ఎల్లొత్తానమ్మా'' అంటూ కదలబోయింది నీలి.

''మీ ఆయనకి సాయం చెయ్యటానికా లేక అతని పని ఎగ్గొట్టించడానికా?'' అన్నాను నేను నవ్వుతూ. బుంగమూతి పెట్టింది నీలి ''అదేటండమ్మాయిగోరూ'' అంది.

''ఉదయం బిందెతో నీళ్ళను మీ ఆయన మీద కుమ్మరించలేదూ'' అన్నాను.

నీలి బుగ్గల్లో కెంపులు పూచాయి. తల భూమిలోపలికి వంచేసింది.

''తలంతా ధాన్నెం పొట్టు పడిపోనాది. తలస్నానం సేయించూ అని ఒకటే గోలండీ. దారొదలడు. ఎల్లనీయడు. సిరాకేసి నెత్తిమీద బిందెతో వంపీసేను''

''ఏం, రాంబాబైనా చక్కగా 'షాంపూ'తో చేసెయ్యొచుగా'' అన్నాను.

''ఆడికి షాంపూలంటే ఇట్టం వుండదండి. నానే కుంకుడుకాయ పులుసు పొయ్యాలంటాడు. నా సేత్తో ఆడి ఈపు రుద్దితేనే తానమాడినట్టుంటాదంటాడు'' మెలికలు తిరిగిపోతూ చెప్తోంది నీలి. నీలి మొగుడితో ఏదో బంధాన్ని ఏర్పాటు చేసుకుంది. ఆ బంధం బలంగా వుంది.

''ఆడితో కల్సి ఓ సెయ్యేత్తే బేగా ఫైనైపోతాదమ్మాయిగోరూ. సేలోకి ఎల్లొస్తా''నంటూ బయల్దేరింది నీలి.

''మొగుణ్ణి కలుసుకోవాలని ఆత్రుతగా వుందా'' అన్నాను నవ్వుతూ.

అందంగా, అమాయకంగా, సున్నితంగా సిగ్గుపడుతూ చిరునవ్వు నవ్వింది నీలి.

''ఆడు ఉదయం నుండి రేతిరిదాకా కట్టపడేది నా సుకం కోసరవే గదండీ, ఆడికి ఆమాత్రం సుకం అందించకపోతే నానేం ఇల్లాలినండీ.''

సుమలత నీలి చెప్పిన ఈ 'థీరీ'కి ఏమంటుందో?

మరి నేను..నేను..నేను శ్రీనివాస్‌ని అలా ఎందుకు చూడలేకపోతున్నా?

★ ★ ★

చెప్పిన సమయంకంటే రెండురోజులు ముందుగానే వచ్చేసాడు. గదిలోకి వస్తూనే ''మనకు సెలవులు మూడురోజులు కాదు. ముప్పైరోజులు'' అన్నాడు ఆనందంగా.

''అదేం?'' అన్నాను ఆశ్చర్యంగా.

''నా వర్కింగ్ రికార్డ్ చూసి హెడ్డాఫీసు వాళ్ళు సిటీలో ఫ్లాట్ గిఫ్ట్‌గా ఇచ్చారు. దాంతోపాటు 'బెస్ట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా' జీతం మరో ఐదు వేలు పెంచారు. దానికి బోనస్‌గా ఈ సెలవులు శాంక్షన్ చేసారు'' అతనిలో విజయం సాధించిన ఆనందం-

''కంగ్రాట్స్'' అన్నాను మనస్ఫూర్తిగా.

''దిసీజ్ కంప్లీట్లీ విత్ యువర్ కో-ఆపరేషన్. నువ్వు సహకరించకపోతే నేనిలా టార్గెట్‌ను దాటి 'ద బెస్ట్' అవ్వలేకపోయేవాణ్ణి'' అతని గొంతులో నాపట్ల 'కన్సర్న్' క్లియర్‌గా విన్పిస్తోంది.

అతన్ని ఇక ఎక్కువ మాట్లాడనీయలేదు నేను. పెదాలకు పెదాలతో తాళం పడింది.

★ ★ ★

''ఇవ్వాళేమిటి స్పెషలూ'' అంటూన్నాడు శ్రీనివాస్.

''కుంకుడుకాయ పులుసు''

''అమ్మో''

''నేను తలంటుతాన్లెండి''

''కంట్లో పడితే మండదూ''

''నేను చల్లార్చలేనూ''

కుంకుడుకాయ రుద్దుతూ వుంటే ఆ స్పర్శ, అతని జుట్టులోనికి వేళ్ళుపోనిచ్చి... అతను 'అబ్బా' అని అంటే సర్ది చెప్పి..అతను అల్లరిగా వంగి చీరకుచ్చిళ్ళను ఊతం చేసుకునే నెపంతో కాలి పిక్కలను పట్టి గిలిగింతలు పెడుతూ వుంటే? ఆ స్పర్శతో ఎదకు పులకరింతలు వచ్చి, చేతులు వణికి, శరీరం అదుపుతప్పబోతుంటే...? 'ఆనందించే హృదయమే వుంటే ఆ ఐదు నిముషాల కాలం వంద వసంతాలకు సమానం కాదూ!'

నా కవితకు ఆఖరి లైను దొరికేసింది.

''అబ్బా, నీళ్ళు పోద్దూ'' అంటున్నాడు శ్రీనివాస్.

బయట నుండి అమ్మ, నీలి మాటలు విన్పించాయి. గబగబా నీళ్ళు పోసేసి బయటకొచ్చాను.

తల తుడుచుకొంటూ బయటకొస్తున్న శ్రీనివాస్‌ని ''అదేంటండి అబ్బాయిగారూ! కళ్ళంత ఎర్రగా వున్నాయి'' అని అడిగింది నీలి.

''మా ఆవిడ ప్రతాపం'' శ్రీనివాస్ సమాధానం విన్పించింది.

★ ★ ★

పుట్టింటి నుండి 'మా' ఇంటికి వెళ్తూ నీలికి ఓ చీర, జాకెట్టూ పెట్టాను.

☆

